మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

నూతన న్యాయ చట్టాలపై
అవగాహన కార్యక్రమాలు

◆ నూతన చట్టాల ద్వారా మరింత వేగంగా కేసుల దర్యాప్తు
◆ బాధితులకు సత్వర న్యాయం : గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్‌రావు

కొత్త చట్టాలపై అధికారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్పీ

గద్వాల ప్రతినిధి జులై 6 ప్రభాత వార్త: భారత ప్రభుత్వం తీసుకవచ్చిన నూతన నేరన్యాయ చట్టాలు 2023 ద్వారా దర్యాప్తు వేగవంతంగా చేయడంతో పాటు బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది. కావున నూతన చట్టాల ప్రకారం కేసుల దర్యాప్తు మరియు విచారణలో పాటించవలసిన నూతన విధానాల మీద క్రింది స్థాయి సిబ్బంది నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు అందరు సంపూర్ణ పరిజ్ఞానం మరియు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, పోలీసు అధికారులకు సిబ్బందికి సూచించారు. కొత్త చట్టాలపై పోలీసు అధికారులకు, పోలీస్ స్టేషన్‌ల రైటర్లకు, సీసీటీఎన్ ఏస్ రైటర్లకు, కోర్టు డ్యూటీ అధికారులకు న్యాయ నిపుణులు పోలీసు లీగల్ అడ్వైజర్ రిటైర్డ్ పీపీ ఈ.రాములు, తో జిల్లా పోలీసు కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు నూతన చట్టాల మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నూతన నేర న్యాయ చట్టాలు 2023 ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వచ్చాయని, ప్రజలకి మరింత సమర్థవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం నూతన చట్టాలలో ని అంశాల మీద సంపూర్ణ అవగాహన పరిజ్ఞానం కలిగి ఉండేందుకు ఇప్పటికే శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని అయినప్పటికి న్యాయ నిపుణుల చేత అవసరమైనప్పుడు ఒరియెంటేషన్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. నూతన సెక్షన్లను ప్రతి ఒక్కరూ కూలంకషంగా నేర్చుకోవాలని ఆదేశించారు.ఇప్పటి వరకుఅమలులో ఉన్న విధానాలను పూర్తిగా నూతన చట్టాలుగా మార్చడం లేదని, ప్రస్తుత సమాజాన్ని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసుల నమోదు తీరు, శిక్షల విధింపు, విచారణ పద్ధతులను వేగవంతం చేయడానికి అవసరమైన మేరకు పలు అంశాలను ఈ నూతన నేర న్యాయ చట్టాలలో మార్చడం జరిగిందని, ఆయా పోలీస్ స్టేషన్‌ల ఎస్హెలు, రైటర్స్ నూతన చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసే క్రమంలో జాగ్రత్తగా ఉంటూ ఒకటికి రెండు సార్లు విశ్లేశించుకుంటూ ముందుకు వెళ్లాలని ఎస్పీ అదేశించారు. అనంతరం లీగల్ అడైజర్ కొత్త చట్టాలలో వచ్చిన మార్పులను అధికారులకు, సిబ్బందికి వివరించడంతో పాటు వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.గుణశేఖర్, డీఎస్పీ సత్యనారాయణ, గద్వాల్, అలంపూర్, శాంతినగర్ సిఐలు, భీమ్ కుమార్, రవిబాబు, సైబర్ క్రైంసిఐ రాజు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్హెలు, స్టేషన్ రైటర్‌లు, సిసిటిఎన్ఎస్ రైటర్స్‌లు, కోర్టు డ్యూటీ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు, యువత
మత్తు పదార్థాలకు బానిసలు కాకండి
-జిల్లా జడ్జీ డి.రాజేష్‌బాబు

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ప్రిన్సిపల్ సివిల్ జడ్జీ సబిత

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 06 ప్రభాతవార్త: యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నాగర్‌కర్నూల్ జిల్లా జడ్జీ డి.రాజేష్‌బాబు అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా నాగర్‌కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జీ డి.రాజేష్‌బాబు మాట్లాడుతూ చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే అనేక రుగ్మతల భారిన పడుతున్నారన్నారు. యువత తమ జీవితాన్ని చేతులారా నాశనం చేసుకోవద్దన్నారు. మాదక ద్రవ్యాలు వాడే వాళ్లలో తీవ్ర దుష్ప్రభావాలు చూపుతాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తమ ఉన్నత లక్ష్యం కోసం చదువుపై మాత్రమే దృష్టి సారించాలని, తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టేలా విద్యార్థులు మసులుకోవాలన్నారు.ఎన్‌డీఏ ఎస్ యాక్ట్-1985పై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలు కలిగి ఉండటం, సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయ విక్రయాలు అన్ని క్రిమినల్ నేరాలకు కఠిన శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి పొందాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ప్రిన్సిపల్ సివిల్ జడ్జీ సబిత మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు అలవాటుతో విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాలను అలవాటు చేసే ముఠాలపై కఠినంగా వ్యవహరించాలన్నార. అలాంటి వాటిని అరికట్టేలా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. ఒక విద్యార్థి మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే ఆ కుటుంబం మొత్తం నరకయాతన అనుభవించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ అనుపమశర్మ, న్యాయవాదులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అధికారి

మిడ్జిల్,జులై 06 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రాలను శనివారం డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ అధికారి జరీనాబేగం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్రాలలో కుల్లిపోయిన, పురుగులు పట్ట కోడిగుడ్లను సరఫరా చేశారని వచ్చిన కథనం మేరకు శనివారం అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ నిర్వహించి అంగన్‌వాడి సూపర్‌వైజర్ కల్పనలను అంగన్‌వాడి టీచర్ నర్మదను ఆడిగి తెలుసుకున్నారు. నాణ్యతలేని గుడ్లను సరఫరా చేశారని వారు తెలపగా విధులు నిర్వహిస్తున్న మీరు సరైనవా కావా అని తెలుసుకుని తీసుకోవాలని హెచ్చరించారు. అంగన్‌వాడి సెంటర్లను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడి సూపర్‌వైజర్ కల్పన టీచర్ నర్మదకు మెమోలు జారీ చేశారు. ఇక్కడ జరిగిన విధానాన్ని పై అధికారులకు తెలుపుతామని, సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు బాధ్యతగా పని చేయాలని లేనిచో తగు చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.

పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

బిజినపల్లి,జులై 06 ప్రభాతవార్త: కారుకొండ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను ఉద్దేశించి డీఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పరచుకుని విద్యలో రాణించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు మధ్యాహ్నం భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. చదువును ఇష్టపడి చదవాలని తల్లిదండ్రులకు పాఠశాలకు ఉత్తమ పేరును తీసుకురావాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలు, రిజిస్టర్లు, రికార్డులు, ఉచిత దుస్తుల పంపిణీ, పాఠ్యపుస్తకాలను తదితర విషయాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరామకృష్ణ, ఉపాధ్యాయులు చైతన్య, ఇంద్రాణి ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి

పోలీస్‌స్టేషన్లలో వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్

-నాగర్‌కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 06 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో నేటి నుంచి వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్‌వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు.వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడిపే వారి వాహనాలను, మైనర్ డ్రైవింగ్ చేసే వారి యొక్క వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, అలాగే ప్రతి వాహనానికి నెంబరు ప్లేట్లు పెట్టుకోవాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడపరాదని,డ్రంక్ చేసివాహనాలు నడిపితేకుటుంబం రోడ్డు పాలవుతుందన్నారు. ఇట్టి విషయాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని జిల్లా ప్రయాణీకులకు ఎస్పీ సూచించారు.

కోర్టు డ్యూటీ అధికారుల పాత్ర కీలకం

◆ నేరస్తులకు శిక్ష పడేలా చూడాలి
◆ నేరాలు చేస్తే శిక్ష పడుతుందనే భయం కలగాలి
◆ కోర్టు డ్యూటీ అధికారుల సమీక్షలో ఎస్పీ జానకి ధరావత్

హాజరైన కోర్టు డ్యూటీ అధికారులు

మాట్లాడుతున్న ఎస్పీ జానకి ధరావత్

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 06 ప్రభాతవార్త: నేరస్తులకు శిక్షలు పడటంలో కోర్టు డ్యూటీ పోలీసు అధికారుల పాత్ర కీలకం అని జిల్లా ఎస్పీ డి.జానకి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ పోలీస్ ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులు, కోర్టు లైసన్ అధికారులతో సమీక్ష నిర్వహించి, పిపి/ఎపిపిలతో ఇంట్రడక్షన్, కొత్త చట్టాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులు, కోర్ట్ లైసన్ అధికారులు, పిపి/ఎపిపి సమన్వయంతో కృషి చేయాలని, నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయంకలగాలని, కేసులలో శిక్షలశాతం పెరగడం ద్వారా పోలీస్‌వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను కట్టడి చేయాలంటే పకడ్బందీ దర్యాప్తు నిర్వహించి సరైన సాక్ష్యాధారాలు అయినటువంటి సాక్షులవాంగ్మూలాలు, లేదాసాంకేతిక, వైద్య ఆధారాలను సేకరించి వాటిని సరైన పద్ధతిలో కోర్టుకు సమర్పించడం ద్వారా నేరస్తులకు కోర్టులో శిక్ష విధించడం జరుగుతుందన్నారు. తద్వారా నేరస్థుల్లో నేరాలకు పాల్పడాలంటేనే భయం కలిగే పరిస్థితి రావాలని, రానున్న రోజుల్లో నేరస్థుల నేరాలను నిరూపణ శాతాన్ని పెంపొందించాలని ముఖ్యంగా నేరస్థులకుశిక్ష పడటం ద్వారాబాధితులకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని ఎస్పీ అన్నారు.అందుకు కోర్టు డ్యూటీ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కాంటెస్టెడ్ కేసుల లో నిందితులు బాధితులను భయపెట్టడం,ప్రలోభాలకు, వత్తిడికి, ఇబ్బందులు గురి చేయడం వంటివి జరిగే అవకాశం ఉంటుందని అందుకు కోర్టు డ్యూటీ అధికారులు బాధితులతో మాట్లాడాలనిఅలాంటి పరిస్థితి ఉంటే వెంటనే ఎస్‌హెచ్‌ఓలకుగాని,సైఅధికారులకుగాని తెలియజేయాలని సూచించారు. కాంటెస్టెడ్ కేసు ప్రతిదశను ఎప్పటికప్పుడు ఎస్హెలకు, ఇన్స్ పెక్టర్‌లకు తెలియజేయాలని,కోర్టు డ్యూటీఅధికారులు, లైసనింగ్ అధికారులు, ఎస్‌హెచ్‌ఓలు సమిష్టిగా పని శిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు.కావునప్రతి ఒక్కరూ బాగా పనిచేసి జిల్లాకు, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకు రావాలని ఎస్పీ సూచించారు .కార్యక్రమంలో అదనపుఎస్పీ రాములు,డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిసిఆర్‌బి డీఎస్పీ రమణారెడ్డి, స్పెషల్ అడిషనల్ పిపి రాంబక్ష్, పిపి జనార్ధన్, ఎపిపి,పోలీస్ స్టేషన్లకోర్టుడ్యూటీ,కోర్టు లైసన్ అధికారులు పాల్గొన్నారు.

మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలి

● మహిళా శక్తి పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి
● వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పనిముట్లు అందించాలి
● విద్యార్థులకు ఏకరూప దుస్తులు రెండు జతలు ఇవ్వాలి
● వనపర్తి జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

మాట్లాడుతున్న జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి ప్రతినిధి జులై 06 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో పారిశ్రామిక రంగాలను నెలకొల్పడమే కాకుండా మహిళా సాధికారత కోసం మహిళా శక్తి పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునే విధంగా మహిళలను ప్రోత్సహించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మహిళా శక్తి పథకం అమలు విధి విధానాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ సేర్ప్ ద్వారా రాష్ట్రంలోని మహిళా సంఘాలకు సబ్సిడీపై రుణాలు ఇచ్చి మహిళలను పారిశ్రామిక వేత్తలు గా మార్చేందుకు మహిళా శక్తి పథకం అమలు చేస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని మహిళ సంఘాల సభ్యులను పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు దాదాపు రూ.327 కోట్లు కేటాయించిందని తెలిపారు. యూనిఫాం స్టిచింగ్,ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్సింగ్,మైక్రో ఫుడ్ ఎంటర్‌ప్రైజేస్, కస్టమ్ హైరింగ్ సెంటర్, పాడీ పరిశ్రమ, పౌల్ట్రీ,బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్లెట్స్, డైరీ పార్లర్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, క్యాంటీన్ సర్వీసెస్, మీసేవా సెంటర్, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్‌మెంట్, ఫ్యాక్రా మహిళా బజార్, సోలార్ పవర్ ప్లాంట్స్ తదితర 15 రకాల పరిశ్రమల ఏర్పాటుకు మహిళా సంఘాల సభ్యులకు అవకాశం కల్పించిందన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులకు ఈ పారిశ్రామిక రంగాల ఏర్పాటుకు పై అవగాహన కల్పించి అవసరమైతే శిక్షణ ఇచ్చి యూనిట్లు నెలకొల్పే విధంగా లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు కృషి చేయాలన్నారు.. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవసరమైన రైతులకు అద్దెకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మత్స్యకార శాఖ, పశు సంవర్ధక శాఖల అధికారులు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. లబ్ధిదారులను గుర్తించి జిల్లాలకు ఇచ్చిన అన్ని యూనిట్లను గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండవ జత ఏకరూప దుస్తుల తయారీ వేగవంతం చేయాలని ఆగష్టు10 లోగా పూర్తి చేసి విద్యార్థులకు అందంచే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణాభివృద్ధి శాఖ పి.డి ని ఆదేశించారు. పి.డి.డి ఆర్ డి ఏ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కే.వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి గద్వాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి

7పార్టీలు మారి సొంత గూటికి చేరిన ఎమ్మెల్యే బికేఎమ్మార్
అత్త,మామలకంటే ఎక్కువ పార్టీలు మారిన అల్లుడు!

సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి

గద్వాల ప్రతినిధి జులై 6 ప్రభాతవార్త: హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి బిఆర్ ఎస్‌కు రాజీనామా చేసి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయన ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్‌లో చేరమని మంత్రి జూపల్లి వత్తిడి తెచ్చారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో తన కుమారుడు సాకేత్ రెడ్డితో కలిసి సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లికృష్ణారావు, పొంగులెటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి, దానం నాగేందర్, రాజీవ్ రెడ్డి, శేషులు ఉన్నారు. ఇదిలా ఉండగా కృష్ణ మోహన్‌రెడ్డి తాత మాజీ ఎమ్మెల్యే డీకే సత్యారెడ్డి, పెద్ద మామ మాజీ మంత్రి డీకే సమర సింహారెడ్డి, చిన్న మామ మాజీ ఎమ్మెల్యే డీకే భరతసింహారెడ్డి, అత్త, మాజీ మంత్రి డీకే అరుణల కంటే ఎక్కువ పార్టీలు మారిన నాయకుడిగా రికార్డ్ సాధించారు. కేవలం 1994 నుండి 2024 వరకు ఎమ్మెల్యే తన రాజకీయ జీవితంలో 7రాజకీయ పార్టీలు మారారు. మొదటి కాంగ్రెస్ పార్టీ నుండి టిడిపి, సమాజ్ వాది పార్టీలో కొనసాగారు. 2005లో అత్త, మామలనుండి విభేదించి అయన స్వంతంగా నగర సుధార్ సమితి స్థాపించి మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలను దీటుగా అభ్యర్థులను పోటీలో నిలబెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గద్వాల జడ్పిటిసిగా టిడిపి పార్టీ నుండి పోటీ చేశారు. అ ఎన్నికల్లో కృష్ణ మోహన్ రెడ్డి జడ్పిటిసి గా గెలుపొందారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపిఅభ్యర్థిగా పోటీ చేసిస్వల్ప ఓట్ల తేడాతో ఓడి పోయారు. 2013లో వైసిపిలో చేరారు.అనంతరం 2014లో బిఆర్ ఎస్‌లో చేరారు.ఈఎన్నికల్లో అయన ఓడిపోయారు.తిరిగి 2018లో బిఆర్ఎస్ నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందారు.

బిఆర్ఎస్ హయాంలో క్రీడలకు ప్రాధాన్యం

● మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్
● అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి :ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి
● మహబూబ్‌నగర్ స్టేడియంలో పదవ రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

క్రీడాకారులు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్, నవీన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై06 ప్రభాతవార్త: టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పదేళ్ల కాలంలో క్రీడా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న పదవ రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలకు కూడా తల్లిదండ్రులు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ర్యాంకులు, మార్కుల పేరుతో పిల్లలపై ఒత్తిడి పెంచుతున్నారని చెప్పారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ పరిధిలో గ్రామాల వారిగా వార్డుల వారిగా క్రీడా ప్రాంగణాలు వ్యాయామ శాలలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా క్రీడా మైదానంలో వసతులు పెంచడంతో పాటు బాలుర జూనియర్ కళాశాల ఎంవిఎస్ డిగ్రీ కళాశాల మైదానాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని గుర్తు చేశారు. సామాన్య ప్రజలతో పాటు క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా మైదానాలను సిద్ధం చేశామన్నారు. జాతీయస్థాయి క్రీడల నిర్వహణకు ముందుకు రావడం అభినందనీయమని చెప్పారు. జాతీయస్థాయి క్రీడల్లోను రాష్ట్ర క్రీడాకారులు రాణించాలని చెప్పారు. ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మహబూబ్‌నగర్ నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆడేందుకు క్రీడాకారులు తయారు కావాలన్నారు. మహబూబ్‌నగర్‌లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఇండోర్ స్టేడియం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక నిధులతో నిర్మాణం చేశారని అన్నారు. అనంతరం క్రీడాకారులకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ నర్సింహులు, ముడా మాజీ ఛైర్మన్ వెంకన్న, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్‌సుందర్‌గౌడ్, రవికుమార్ పాల్గొన్నారు.

భూసేకణ పూర్తి చేయాలి

మహబూబ్‌నగర్ చించోలి ఎన్‌హెచ్ 167 ఎన్ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేంద్రిబోయి

హైవే పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్రిబోయి

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 06 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ చించోలి నేషనల్ హైవే 167 ఎన్ పనులు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శనివారం పరిశీలించారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ నుండి వికారాబాద్ జిల్లా దుగ్యాల గేట్ వరకు 60 కి.మీ. మేర ప్యాకేజీ 1 పనుల లో 40 కి.మీ. మేర పనులు పూర్తి చేశారు. జిల్లాలో భూత్పూర్ నుండి మొదలైన పనులు జిల్లాలో గండీడ్ మండలం జానంపల్లి వరకు 47 కి.మీ. జిల్లాలో పనులు జరుగుతున్నాయి. కలెక్టర్ జిల్లాలో భూత్పూర్‌లో ప్రారంభం నుండి హన్వాడ వరకు పనులు పరిశీలించి పెండింగ్ భూసే కరణ పనులపై చర్చించారు. భూత్పూర్ సమీపంలో ఉన్న సాగునీటి చెరు వు నేషనల్ హైవే నిర్మాణంలో చెరువు కట్ట దెబ్బ తినకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణంకు అంచనాలు రూపొందించి సమర్పించాలని సాగునీటి శాఖ అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్ పట్టణంలో నెక్స్ షోరూం నుండి మహబూబ్‌నగర్ చించోలి బైపాస్ అలైన్మెంట్ పాలమూరు యూనివర్సిటీ, వెటర్నరీ కాలేజీ, డంపింగ్ యార్డు, చిన్నదర్పల్లి గోదాం, హన్వాడ వరకు కలెక్టర్ పరిశీలించారు.డంపింగ్ యార్డు, చిన్నదర్పల్లి గోదాం, హన్వాడ వరకు కలెక్టర్ పరిశీలించారు.డంపింగ్ యార్డు తరలింపుపై అధికారులతో చర్చించి త్వరగా వేరే ప్రాంతానికి తరలింపు చేయాలని మున్సిపల్ అధికారులను ఆమె ఆదేశించారు. చిన్నదర్పల్లి వద్ద అటవీ భూములకు సంబంధించి అటవీశాఖ అనుమతుల కోసం పంపించినట్లు, త్వరగా అనుమతుల కోసం ఉన్నతాధికారులతో చర్చించి క్లియర్ చేయాలని సూచించారు. పెండింగ్ భూసేకరణపూర్తికి చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆమె ఆదేశించారు. కలెక్టర్ వెంట నేషనల్ హైవే ఈఈఐ రమేష్, డీఈఈఎన్. రమేష్‌బాబు, ప్రాజెక్టు ఇంఛార్జి, సిబ్బంది ఉన్నారు.

వయోజనులందరికీ అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

● గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు

అక్షరాస్యతపై అధికారులతో సమీక్ష చేస్తున్న అదనపు కలెక్టర్

గద్వాల ప్రతినిధి జులై 6 ప్రభాతవార్త: జిల్లాలో ఉన్న వయోజనులందరికీ న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంలో భాగంగా అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడిఓసి కాన్ఫరెన్సు హాలు నందు సంబంధిత శాఖల జిల్లా అధికారులతో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు నిర్ధిష్టమైన కార్యాచరణ రూపొందించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. 15 సంవత్సరాల పై బడిన యువజనులందరికీ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ, బేసిక్ ఎడ్యుకేష

కళాశాల విద్యార్థులకు జూనోసిస్ పట్ల అవగాహన

విద్యార్థులకు జూనోసిస్ పట్ల అవగాహన కల్పిస్తున్న సీహెచ్ఓ,హెచ్ఎస్ తదితరులు

భూత్పూర్,జులై 6,ప్రభాతవార్త: మానవేతర జీవుల వల్ల సంక్రమించే వ్యాధుల(జూనోసిస్)పట్ల శనివారం మండల పీహెచ్సీ అధికారులు,సిబ్బంది భూత్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పీహెచ్ఓ అయూబ్‌ఖాన్,హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మానవేతర జీవులు ముఖ్యం గా పెంపుడు జంతువులు,ఇతర జంతువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌భాస్కర్ గుప్త ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

భూత్పూర్ పీఏసీఎస్‌లో అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు

-సహకార జెండా ఎగురవేసిన పీఏసీఎస్ చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి

భూత్పూర్,జులై 6,ప్రభాతవార్త: అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పుర స్కరించుకుని శనివారం భూత్పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయ ఆవరణలో సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి సహకార జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి మాట్లాడు తూ పీఏసీఎస్‌ల ద్వారా సన్న, చిన్నకార రైతులు లబ్ధి పొందుతున్నారని, దేశానికి వెన్నెముకలా ఉంటోన్న అన్నదాతలైన రైతులు సుభిక్షంగా ఉన్నప్పుడే దేశం బాగుపడు తుందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతుల సంక్షేమం కోసం సహ కార సంఘాలేర్పాటయ్యాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ రత్నయ్య,డైరెక్టర్ గడ్డంరాములుతో పాటు ఉద్యోగి రెడ్డికుంట వెంకటేష్ ఇతర డైరెక్టర్లు పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

వనపర్తి నూతన మార్కెట్ చైర్మన్‌కు సన్మానం

కొత్తకోట జులై 06 ప్రభాతవార్త: వనపర్తి మార్కెట్ చైర్మన్‌గా ఎంపికైనా శ్రీనివాస్ గౌడ్‌ను వనపర్తి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ వామన్‌గౌడ్, ఉమ్మడి జిల్లాల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి గాడీల ప్రశాంత్,గౌడ్ సంఘం నాయకులు కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ యార్డ్‌లో మీ సేవలు స్థిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు తిరుపతన్న గౌడ్, జిజె శ్రీను, కౌన్సిలర్ మధు, నరసింహగౌడ్, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన మఖ్తల్ ఎమ్మెల్యే

ఆత్మకూర్ జులై 06 ప్రభాతవార్త : ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఆరవ తరగతి చదువు తున్న సల్మాన్ అనే విద్యార్థి స్పోర్ట్స్ పాఠశాలలో ప్రతి భ కనబ రిచినందుకుగాను మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విద్యార్థిని ప్రత్యే కంగా అభినందించారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి స్పోర్ట్స్ పాఠశాలలో సల్మాన్ అత్యం త ప్రతిభ కనబరిచినట్లుగా వనపర్తి జిల్లా స్పోర్ట్స్ పాఠశాల యాజమాన్యం ప్రకటించిన నేపథ్యంలో శనివారం రోజు విద్యార్థిని ఆత్మకూరుకు చెందిన నాయకులుఎమ్మెల్యే వాకిటి శ్రీహరిదగ్గరకు తీసుకువెళ్లడంతోఎమ్మెల్యే ప్రత్యే కంగా అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యే విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించడంతో విద్యార్థి సంతోషం వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ పాఠశాలలో ఆత్మకూరు కొరకు చెందిన విద్యార్థి ప్రతిభ కనబరచడంతో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు విద్యార్థిని ప్రత్యేకంగా ప్రశంసించారు.

గద్వాల ఎమ్మెల్యేని సన్మానించిన రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు

గద్వాల ప్రతినిధి జులై 6 ప్రభాతవార్త: హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే తనయుడు సాయి సాకేత్ రెడ్డికి గద్వాల రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కౌన్సిలర్ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి, గద్వాల నియోజకవర్గం నాయకులు జంబురామన్‌గౌడ్, విజయ్, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చక్రధర్, ఉరుకుందు,శివారెడ్డి, వెంకన్నగౌడ్,చంద్రశేఖర్, గోపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శనైశ్చరస్వామికి తిల తైలాభిషేక పూజలు

బిజినేపల్లి,జులై 06 ప్రభాతవార్త: నందివడ్డెమాన్ గ్రామంలో ఆషాడమాసం పాడ్యమి శనివారం నాడు శ్రీ సార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ శనివారం నాడు భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారని వివరించారు. ఈ మాసంలో శనేశ్వరస్వామికి, పరమ శివునికి పూజలు చేయడం విశేష పుణ్య ఫలితం లభిస్తుందన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రిత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వర స్వామిని, నువ్వులనూనె, జిల్లెడుపూలు, జమ్మిజిల్లెడు ఆకులతోఈరోజు స్వామివారిని పూజించారని తెలిపారు. అనంతరం బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి. గోపాలరావు, ఆలయ కమిటి సభ్యులువీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, జయంత్, ప్రణవనాథ్, విశ్వారాధ్య సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇక మున్సిపాలిటీల వంతు..!!

- పదవీ కాలాలు ముగిసిన సర్పంచులు,ఎంపిటీసీలు

- పంచాయతీలు,మండల,జిల్లా పరిషత్తులపై పట్టుకు పార్టీల యత్నాలు

భూత్పూర్,జులై6,ప్రభాతవార్త: తొలుత ఎమ్మెల్యేలు,ఆ తర్వాత ఎంపీలు, తదుపరి సర్పంచులు,ఆపై ఇటీవల ఎంపీటీసీల పదవీకాలాలు ముగిశాయి. ఎమ్మెల్యేలు,ఎంపీల ఎన్నికలు జరిగి ఇటు రాష్ట్రాలు,అటు కేంద్రంలో నూతన ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి.ప్రస్తుతం అందరి దృష్టి స్థానికాలపై ఉంది. అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున ఆయా పార్టీలు ప్రస్తుతం స్థానికంపై గురి పెడుతున్నాయి. గ్రామ పంచాయతీలు,తండాలలో పట్టు సాధించేందుకు సర్పంచులు,మండలస్థాయిలో అధికారం చెలాయించేందుకు ఎంపీటీసీలు,జిల్లా పరిషత్తులలో పీఠం వేసేందుకు జెడ్పీటీసీలు,పట్టణ,జిల్లా స్థాయిల్లో మున్సిపల్,జెడ్పీ చైర్మన్ల పదవులు దక్కించుకునేందుకు తహతహ లాడుతున్నారు. రానున్నఎన్నికలనెదుర్కొనేందుకు సన్నద్ధమౌతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్ని త్వరలో నిర్వహించేందుకు కేంద్ర,రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు కసరత్తును ఆరంభించినట్లు విశ్వసనీ యంగా తెలుస్తోంది.ఇక అందరి దృష్టి స్థానిక ఎన్నికలపైనే ఉందనే చెప్పాలి.మహబూబ్‌నగర్ జిల్లా లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 16మండలాల్లో దాదాపుగా 316 గ్రామపంచాయతీలున్నాయి.భూత్పూర్‌మండలంలో మొత్తం18గ్రామ పంచాయతీలు,పది చొప్పున ఎంపీటీసీ,మున్సిపల్ కౌన్సిలర్లు,ఒక జెడ్పీటీసీ పదవులకు ఎన్నికలు జరుగనున్నాయి.గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలలో అధిక స్థానాలాశించి నిరాశపడ్డ పార్టీలు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్ని కల్లో తమ సత్తాను చాటేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచి అధికారం చేపట్టిన పార్టీలు అదే ఊపుతో స్థానిక సంస్థల ఎన్నికల కూడాఅదే జోరును కొనసాగించేందుకు వ్యూహరచన చేస్తు న్నాయి.మరో మూణ్ణాల్నెల్లలో రాష్ట్రంలో సర్పంచి,ఎంపిటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికలను ఎదుర్కొనేందుకు ఆయా పార్టీలు సన్నద్ధమౌతున్నాయి. ఏడ్నెళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ప్రజలముందు కొచ్చి 119అసెంబ్లీ స్థానాలకు గాను 53శాతంతో 64స్థానాలు గెలిచిరాష్ట్రంలో అధికార పీఠాన్నిదక్కించుకుంది.పార్టీ అధ్యక్షునిగా కొనసాగిన ఎనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణకు కొత్త సీఎంగా గడిచిన ఏడున్నర నెలల నుంచి కొనసాగుతున్నారు.ఇదే ఊపుతో అధికార పార్టీ కాంగ్రెస్ స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కూడా ఇదే జోరును కొనసాగించి స్థానికంలో కూడా వీలైనన్ని సర్పంచులు,ఎంపిటీసీ,జెడ్పీటీసీ స్థానాలు గెలిచి స్థానిక సంస్థలలో పట్టును సాధించాలని ఆశి స్తోందని చెప్పక తప్పదు.ఇక రెండు పర్యాయాలు సీఎంగా తెలం గాణలో అధికారం చేపట్టిన తెలంగాణ ఉద్య మనేత మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్‌ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు నడిపి తమ పార్టీ బీఆర్ఎస్‌కుపూర్వ వైభవాన్ని తెచ్చేందుకుమాజీ సీఎం కేసీఆర్,పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ సీనియర్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు,మాజీ మంత్రులు తమ వంతు కృషి చేస్తున్నారు.ప్రస్తుతం స్థానిక సంస్థలలో సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు,ఎంపిపీలు,జెడ్పీ చైర్మన్లు. మున్సిపల్ చైర్మన్లు అధికశాతం బీఆర్ఎస్‌పార్టీకి చెందినవారే ఉన్నారని చెప్పవచ్చు.అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో ఆశించిన స్థానాలు దక్కక భంగపాటుకు లోనైన బీఆర్ఎస్ పోయిన పరువునుదక్కించు కోవాలనిస్థానికసంస్థల్లో అత్యధిక స్థానాలుగెలిచి గ్రామపంచాయతీలు, మండల,జిల్లా పరిష తులతో పాటు మున్సిపాలిటీలలో అభ్యర్థుల్ని గెలిపించుకుని ఆయా సంస్థల లో అధికారాన్ని చేపట్టి తమ ప్రాభవాన్ని నిలుపుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.బీజేపీ కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ నుంచి అభ్యర్థుల్ని నిలిపి వీలైనన్ని సర్పంచులు,ఎంపీటీసీలు,జెడ్పీటీసీ పద వులు దక్కించుకుని స్థానికంలో కొంత పట్టును సాధించాలనే తపనలో ఉన్న ట్టు తెలుస్తోంది.త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ పరంగా కాకుం డా వ్యక్తులపై అధికశాతం ఆధారపడడంతో ఎంపీటీసీ,జెడ్పీటీసీల కంటే సర్పంచులదే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రభావమెక్కువగా ఉంటుందని చెప్పక తప్పదు.

డబుల్ బెడ్స్‌లో అన్నీ సమస్యలే..!!

-మిషన్ భగీరథ నీరు అందరికి అందని ద్రాక్షే..

-ఇంటర్నల్ రోడ్లపై మురుగునీరు..

-వద్దురా బాబు ఈ ఇళ్లు అంటున్న కాలనీవాసులు..

భూత్పూర్,జులై6,ప్రభాతవార్త: గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్స్ ఇళ్ల సదుపాయాల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. అందంగా ఇళ్లు నిర్మించి ఇచ్చారేకానీ ఇళ్లకు విద్యుత్ సరఫరా,మంచినీటి సరఫరా,అండర్ డ్రైనేజీ నిర్మాణాలు అంతంత మాత్రంగానే ఉంటున్నాయని డబుల్ బెడ్ ఇళ్ల కాలనీవాసులు వాపోతున్నారు. ముఖ్యంగా భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటోవార్డు సిద్దయ్యపల్లి వద్ద గత టీఆర్ఎస్ ప్రభుత్వం లబ్ధిదారులకు నిర్మించి ఇచ్చిన 288డబుల్ బెడ్ ఇళ్ల అరకొర సౌకర్యాలతో సతమతమవుతున్నాయి.విద్యుత్ సరఫరా కోసం లబ్ధిదారు లే సొంత ఖర్యులతో ఇళ్లల్లో స్విచ్‌బోర్డులు,మీటర్లు,స్విచ్చులు భిగించుకున్నట్లు లబ్ధిదారులు పేర్కొంటున్నారు.ఇక తాగు నీటి కోసం నామమాత్రంగా నాణ్యతలేని సింటెక్స్ వాటర్ డ్రమ్ములు ఏర్పాటు చేసినప్పటికి వీటిని నీటితో నింపేందుకు నీటి సరఫరా లేదు.రెండుమూడ్రోజులకోసారి మంచినీటి సరఫరా గావిస్తున్న ఉన్న రెండు మోటార్లు కాలిపోవడంతో కాలనీవాసులు మున్సిపాలిటీ ట్యాంకుల ద్వారా సరఫరా చేసే నీటిపైఆధారపడాల్సి వస్తోందని పలువురు కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అప్పుడప్పుడు సరఫరా అవుతున్న మిషన్ భగీరథీ తాగునీటి కోసం నిద్రాహారాలు మానేసుకుని బిందెతో కుస్తీ పట్టాల్సిన పరిస్థితేర్పడిందని,బిందెడు మంచనీళ్ల కోసం పనులు మానుకుని ఇంటివద్ద ఉంటూ నీటిని పట్టుకోవాల్సిన అవసరమేర్పడిందని కాలనీవాసులు వెదవి విరుస్తున్నారు.ఇక అసలు విషయానికొస్తే మురుగునీరు పైపులు పగిలి డ్రైనేజీ నీరు రోడ్లపైకి చేరి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయని కాలనీవాసులు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత మున్సిపల్ అధికారులు సిద్దయ్యపల్లి డబుల్ బెడ్ ఇళ్ల సమస్యల్ని పట్టించుకుని తమకు మంచినీరు,డ్రైనేజీ సమస్యలు లేకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఉపాధి కూలీల నిరసన

ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కూలీలు

బిజినేపల్లి,జులై 06 ప్రభాతవార్త: ఉపాధి కూలీల సొమ్ముపైనా గద్దల్లా వాలి ఉపాధి సిబ్బంది కూలీల వేతన దోపిడీ చేస్తున్నట్లు నంది వడ్డెమాన్ గ్రామ కూలీలు ఆరోపిస్తూ శనివారం ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలకు ఏడాదికి వందరోజుల పని కల్పించడం ద్వారా సామాజిక, ఆహార భద్రతను పెంపొందించడం కోసం జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకువస్తే పనొకరిది..సొమ్మొకరిది అన్నట్లు కష్టజీవుల సొమ్ములు పనులకు వెళ్లని వారి ఖాతాల్లోకి వెళ్తున్నాయని వివరించారు. కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో రోజు చేసే కూలీలకు మస్టర్లు సరిగా వేయకుండా అసలు పనికిరాని వారికి మస్టర్లలో నమోదు చేసి కూలీ చెల్లిస్తున్నారని ఎంపిడిఓ కథలయ్యకు తెలిపారు. ప్రతిరోజు సర్వర్ పని చేయడం లేదని రాత్రివేళ తనకు నచ్చిన వారికి కూలీ వేస్తూ తమ రెక్కల కష్టాన్ని దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. 20 మంది కూలీకి వస్తే 30 మంది వచ్చినట్లుగా హాజరు వేస్తున్నారని తెలిపారు. పేదలు కష్టపడి పనిచేస్తే పనికి వెళ్ళని వారికి కూలీలు చెల్లించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామంలో ఇటీవల రైతుల పొలాల్లో ఫామ్‌ఫండ్ గుంతలను జెసిబిలతో తీయించి కూలీలతో తీయించినట్లుగా బిల్లు చేసుకున్నారని గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌పై పూర్తిస్థాయి విచారణ చేస్తే కూలీలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. సామాజిక తనిఖీల్లో బయట పడుతున్నా పట్టించుకునే దిక్కులే కుండా పోయిందని కూలీలు ఆవేదన వెలిబుచ్చారు. అనంతం ఎంపిడిఓకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పర్వతాలు, నిరంజన్, రామస్వామి, రాములు పాల్గొన్నారు.

ఎంపిడిఓకు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధి కూలీలు

రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలి

రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్

మాట్లాడుతున్న తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్

అమరచింత జులై 06 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రుణామాఫీ చేస్తామని హామి ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి, బి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండల పరిధిలోని రామిరెడ్డి పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ తో పాటు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు రైతుల ఖాతాలో రైతు భరోసా జమ చేయడం లేదని ఆయన అన్నారు. వర్షాకాలంలో రైతులు పంటలు వేసుకునేందుకు అప్పులు చేస్తున్నారని స్పందించి రైతులకు రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని రైతులకు సబ్సిడీ ఎరువులు, విత్తనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతన్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7 నుండి వనపర్తి జిల్లా నాగవరం తండాలో తెలంగాణ రైతు సంఘం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఈ శిక్షణ తరగతులకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిసాగర్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్, హాజరవుతున్నారని జిల్లాలో రైతులు భారీగా పాల్గొనాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మోహన్, నాగరాజు, అనిల్, శంకర్, అశోక్ పాల్గొన్నారు.

పోరాటాల ద్వారానే సమస్యలు సాధించుకుంటాం!

ఆత్మకూర్ జులై 06 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పోరాటాలలో నిర్వహిస్తూ సమస్యలు సాధించుకుంటామని ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు కృష్ణ మాదిగ అన్నారు. శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని ఖానాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో పాటుగా జెండా కట్టల నిర్మాణాలు చేపట్టనున్నట్లుగా ఆయన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు న్యాయం చేయాలని మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాల ద్వారానే పెన్షన్లు పెంచబడ్డాయని ప్రస్తుత ముఖ్యమంత్రి మాత్రం దివ్యాంగులకు పెంచిన పెన్షన్లను పంపిణీ చేయకుండా కలయాపన చేస్తున్నాడని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దివ్యాంగులకు 6000 పెన్షన్ చెల్లించాలని ఆయన కోరారు. ఏబిసిడి వర్గీకరణ సాధించేవరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమన్న అభి దేవరాజు తదితరులతో పాటుగా పలువురు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వట్టెం వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

బిజినేపల్లి,జులై 06 ప్రభాతవార్త : వట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆషాడమాస ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి.శనివారం వేద బ్రాహ్మణులమంత్రోచ్ఛారణ మధ్య లక్ష్మీ గోదాదేవి అమ్మవార్లకు వెంకటేశ్వర స్వామికిప్రత్యేక పూజలునిర్వహించారు.ఉమ్మడిజిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ సంతోష్

గద్వాల ప్రతినిధి జులై 6 ప్రభాతవార్త: జోగు లాంబ గద్వాల్ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ శనివారం బాధ్య తలు స్వీకరించారు. జడ్పీ పాలక వర్గం పదవి కాలం పూర్తి కావడంతో కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ శనివారం జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇంచార్జి ముఖ్య కార్యనిర్వహణ అధికారి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, కలెక్టర్‌కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఛాంబర్‌లో ఇంచార్జి అదనపు కలెక్టర్ నర్సింగరావు సంతకాలు చేయించి బాధ్యతలు అప్పగించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో పరిచయం చేసుకుని సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకుని సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ప్రజా పాలన పెండింగ్ దరఖాస్తులను అప్డేట్ చేయించుకోండి

బాలానగర్ ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ రాజశేఖర్‌పటేల్

ప్రజాపాలన దరఖాస్తుల అప్డేట్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

బాలానగర్, జులై 06 ప్రభాతవార్త: గత జనవరి నెలలో ప్రభుత్వం స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తులో ఉన్న తప్పులను సరిదిద్దుకునేందుకు అవకాశం కల్పించబడిందని, దీనిని సంబంధిత దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ రాజశేఖర్ పటేల్ పిలుపునిచ్చారు.శనివారం ఈమేరకు ఆయన ప్రజాపాలనకువచ్చిన దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు.ప్రజాపాలన దరఖాస్తు,ఆధార్‌కార్డు,రేషన్‌కార్డు, గ్యాస్ బండ, కరెంటుబిల్లు తప్పని సరిగా తీసుకురావాలని సూచించారు. ప్రజాపాలన అప్లికేషన్‌లో ఇచ్చిన ఆధార్ కార్డు, రేషన్‌కార్డు మ్యాచ్ అయ్యాక సంబంధిత ఫోన్‌కు ఓటిపి వస్తుందని, కాబట్టి ఫోన్ తప్పక తీసుకురావాలని సూచించారు. మరిన్ని సందేహాలకు ఎంపిడిఓ కార్యాలయసిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

మైనార్టీ విద్యార్థులు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోండి

గద్వాల ప్రతినిధి జులై6 ప్రభాతవార్త: విదేశాలలో ఉన్న చదువులు చదువుకునేందుకు మైనార్టీ విద్యార్థుల స్కాలర్‌షిప్ కు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైనట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం. ప్రసాద రావు ఒక ప్రకటనలో తెలిపారు. 01.01.2024 నుండి 31.07.2024 వరకు అడ్మిషన్ పొందిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన విద్యార్థులు ఏదైనా పిజి కోర్సుకు సంబంధించి ఆన్‌లైన్ విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన విద్యార్థులు ఏదైనా పిజి కోర్సుకు సంబంధించి ఆన్‌లైన్ వెబ్‌సైట్ నుండి దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. దరఖాస్తు సమయంలో కుల నివాస ధ్రువీకరణ పత్రం ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ మార్కుల మెమో ఇతర పత్రాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌గా 20 లక్షలతో పాటు విమానా టికెట్ ఖర్చులు అందజేస్తామని తెలిపారు.దరఖాస్తు చివరి తేది 07.08.2024 దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వారి యొక్క హార్డ్ కాపీలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయం,గద్వాల నందు తేది.27.08.2024 లోపు ఇవ్వవలెనని, ఇతర వివరాలకోసంఫోన్ నెం.8099059007 కు సంప్రదించగలరని తెలియజేశారు.

పీఎసీఎస్ కార్యాలయంలో అంతర్జాతీయ సహకార దినోత్సవం

కార్యాలయ ఆవరణలో 7 రంగుల జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, జులై06 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా కార్యాలయ ఆవరణలో 7 రంగుల జెండాను చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఎరువులు, దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలు అందిస్తూ రైతుల పక్షాన సహకార సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ చ

ఘనంగా బాబు జాగ్జీవన్ రామ్ వర్ధంతి

బాబు జగ్జీవన్‌రాం సేవలు ఎనలేనివి : మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కొత్వాల్

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 06 ప్రభాతవార్త: దేశానికి బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు ఎనలేనివని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రాం వర్ధంతి నిర్వహించారు. అదే విధంగా తెలంగాణ చౌరస్తాలో జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్వాల్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. దేశ అభివృద్ధి కోసం తనవంతు సేవలు అందించినట్లు తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా, డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు బ్రహ్మయ్య,అవేజ్, అజ్మత్‌అలీ,రాములు యాదవ్, గంజి ఆంజనేయులు,పీర్ సాదిక్,నాగరాజు, చంద్రశేఖర్, ఫహీం,ఫయాజ్, నర్సింలు, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

జడ్చర్లలో: జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నాయకులు నివాళులర్పించారు. జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ కోడ్గల్ యాదయ్య పాల్గొని, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు కృష్ణన్న, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఉమ్మ డి జిల్లా ఇంఛార్జి టైగర్ జంగయ్య, కొంగళి నాగ రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయ కులు దగ్గుల బాలరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కరాటే శ్రీను మాదిగ, అడ్వకేట్ కొంగళి శ్రీకాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బచ్చళ్ళ వినోద్‌కుమార్ మాదిగ,జడ్చర్ల కౌన్సిలర్ విజయ్ మాదిగ,నందారం యాదయ్య, నరిగే యాదయ్య, నర్సింలు, లింగంపేట్ కృష్ణయ్య,మల్లేష్, రాజు,లక్ష్మణ్, శ్యాంసుందర్, ఆవంఛ మాజీ సర్పంచ్ ఊషన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

కొత్తకోట జులై 06 ప్రభాతవార్త: కొత్తకోట పట్టణ కేంద్రంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడులు ఆయా పార్టీల నాయకులు కలిసి ఘనంగా జరుపుకున్నారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. సమాజంలో అణగారిన ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం శ్రమించిన సంఘ సంస్కర్త స్వతంత్ర సమర యోధులు మాజీ భారతఉప ప్రధానిబాబు జగ్జీవన్ రామ్ అని అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లె పాగు ప్రశాంత్, మాజీ జడ్పీటీసీ బాబు, కిసాన్‌సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బోయేజ్, కృష్ణారెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మిషేక్, బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, సుభాన్, ఇశ్రాయిల్, చర్లపల్లి శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి,మాసన్న,శేఖర్, ఆంజనేయులు, కానాయపల్లి, గోకరయ్య,కృష్ణయ్య, నవీన్, వెంకటయ్య,శ్యాం,రాములు యాదవ్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ జులై 06 ప్రభాతవార్త: భారత మాజీ ఉప ప్రధాని సంఘసంస్కర్త అయినటువంటి బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను శనివారం రోజు ఆత్మకూరు పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందు గా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళుల ర్పించారు. ఈ సందర్భం గా ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మధ్యపాక లక్ష్మయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులను ఐక్యం చేయడంతో పాటుగా సంఘసంస్కర్తగా నిలిచి నటువంటి బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. దేశవ్యాప్తంగా దళితులకు విద్య ద్వారానే అభివృద్ధి చెందుతామని దళితులను మేల్కొల్పి పోరా టాల వైపుకొనసాగించిన మహానీయుడుగా ఆయన అభివర్ణిం చారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బోరెట్టి రాము, ఎనుముల కిషోర్ కుమార్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

మక్తల్ టౌన్,జులై 06 ప్రభాతవార్త: భారత ఉప ప్రధానిగా సేవలందించి జాతి ప్రయోజనాలు కార్మికవర్గ ప్రయోజనాలు నెరవేర్చిన డా.బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా బాబు జగ్జీవన్‌రామ్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక నారాయణపేట క్రాస్ రోడ్డులో బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డా.బాబు జగ్జీవన్‌రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ ఆశయాలు, ఆలోచన విధానంతో రాజకీయ చైతన్యం కలిగిన ప్రతి ఒక్కరు జాతి ప్రయోజనాకు కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీసాయి రియల్ ఎస్టేట్ వ్యాపారి ఈలప్ప ముదిరాజ్,అంబద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జె.నర్సింలు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రెమ్ కుర్మయ్య, సభ్యులు చెన్నకేశవులు, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు ప్రజాపక్షం విలేఖరి అచ్చప్ప, జుట్ల ఆనంద్, సహాయ కార్యదర్శి ఏలిగాండ్ల బాలప్ప, బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు చందాపూర్ అశోక్, జుట్ల సాగర్, కేశవనగర్ బిజెపి నాయకులు జుట్ల శ్రీనివాస్, బాబు పాల్గొని నివాళులర్పించారు.

బాలానగర్,జులై 06 ప్రభాతవార్త: బాలానగర్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమర యోధుడు, సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రావు వర్థంతిని ఘనంగా నిర్వహించారు. మండల అంబే ద్కర్ సంఘ అధ్యక్షుడు పెద్దాయపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమంలోజగ్జీవన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పిం చారు. ఆయన దేశానికి చేసిన సేవలను, అలాగే దళిత జాతికి చేసిన సేవల ను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కల్వకుర్తిటౌన్, జూలై 06 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని సిల్వర్‌జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో బృంగి ఆసుపత్రి హైదరాబాద్ వారి సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు చింతల వెంకట రమణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సిల్వర్ జూబ్లీక్లబ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ శిబిరంలో జనరల్‌షుగర్ వ్యాధి,గుండె,నరాలకు, ఎముకలకు సంబంధించిన ప్రత్యేక వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సదకాశాన్ని చుట్టుప్రక్కల గ్రామాల, పట్టణ ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని బృంగిఆసుపత్రి చైర్మన్ డాక్టర్ బృంగి శిరిష్‌కుమార్ కోరారు.

ప్రజాసేవకు పదవి విరమణ ఉండదు

◆10 ఏండ్ల అభివృద్ధి 10 కాలాలు గుర్తిండిపోతాయి
◆దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట జులై 06 ప్రభాతవార్త: ప్రజాసేవకు పదవి విరమణ ఉండదని, 10 ఏండ్లలో చేసిన అభివృద్ధి 10 కాలాల పాటు గుర్తుండి పోతుందని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మదనాపురం మండలానికి చెందిన జడ్పిటిసి, మండల కో ఆప్షన్, ఎంపిటిసి ల పదవి కాలం ముగిసిన సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దంతనూరు గ్రామంలో ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లా డుతూ 10 ఏండ్లు అధికారంలో ఉండి దేవరకద్ర నియోజకవర్గాన్ని అభి వృద్ధి పథంలో నడిపించమని పేర్కొన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన మనం తప్పకుండ వచ్చే 5 ఏండ్ల తర్వాత మనమే అధికారంలో ఉంటామని దీమా వ్యక్తం చేశారు. 70 ఏండ్లల్లో జరగని అభివృద్ధి 10 ఏండ్లలో చేసి చూపమని అన్నారు. రైతులకు సకాలంలో రైతు బందు వేసి కెసిఆర్ ఆదుకునేవాడని గుర్తు చేశారు. ఇప్పుడేమో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



జడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

రైతులకు రైతుబందు వెయ్యకుండా కాలయాపన చేస్తున్నాడని మండి పడ్డారు. రైతు రుణమాఫీ లేదు రైతు భీమా లేదు అని ఎద్దేవా చేశారు, నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటూ భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయి లో పదవులు అనుభవించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రజాప్రతినిధులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కృష్ణయ్య, మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, మదనాపూర్ మాజీ సర్పంచ్ రామ్, నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, జయంతి, విజయేందర్ రెడ్డి, బాలకృష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నాయకుల తీరు మారాలి

◆వనమాసం కార్యక్రమం కోసం తీసిన గుంతలు..
◆అధికారులు తీసిన గుంతలలో బిజెపి నాయకులు చెట్లు నాటడం ఏంటి?!
◆మున్సిపల్ కమిషనర్‌కి సమాచారం ఇవ్వకుండా కార్యక్రమం ఎలా చేపడతారు?
◆మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్

వనపర్తి ప్రతినిధి జులై 06 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో 26వ వార్డులో బాబు జగ్జీవన్ రావు వర్థంతి సందర్భంగా బిజెపి నాయకులు చేసిన కార్య క్రమం పై మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ అధికారులకు, స్థానిక కౌన్సిలర్‌కు, సమాచారం ఇవ్వకుండా మున్సిపల్ సిబ్బందిని భయపెట్టి గుంతలు తీసిన వాటిలో బిజె పి నాయకులు వచ్చి పిచ్చి మొక్కలు నాటడం ప్రజలు ఎవరు హర్షించరు అని అన్నారు. వనమాసం కార్యక్రమాన్ని కలెక్టర్ ఆదేశాలతో కొన్ని ప్రదే శాలను ఎంచుకొని గుంతలను తీపియడం జరిగింది, వారం పది రోజుల్లో స్థానిక ఎమ్మెల్యేను, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులతో కార్యక్ర మాలు చేపట్టాలి అని తిసిన గుంతలలో ఎవరికి సమాచారం ఇవ్వకుండా చెట్లు నాటడం జరిగింది. ఇలా చేయకూడదు అని బిజెపి నాయకులకు తెలి యదా అడుగుతున్నా, నిజంగా చెట్లు నాటాలి అనే కార్యక్రమాలు చెయ్యాలి అనుకుంటే మున్సిపల్ అధికారులకు మున్సిపల్ కమిషనర్ కి సమాచారం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

ఇస్తే మున్సిపల్ చైర్మన్‌గా, నేను గాని మున్సిపల్ అధికారులు గానీ మీకు స్థలం చూపించే వాళ్లం మేము కూడా హర్షిస్తాం. గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌గా, జడ్పీ చైర్మన్ చేసినారు కదా అధికారులకు సమాచారం ఇవ్వాలని, మర్చిపోయారా ఇక ముందు ఇలాంటి కార్యక్రమాలు చెయ్యొద్దని హితువు పలికారు.మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణమాట్లాడుతూ...మున్సిపల్ ఆధ్వర్యంలో చెట్ల కోసం గుంత లు తీసిన దానిమీద మీ పెత్తనం ఏంటి అడుగుతున్నా అని అన్నారు, మున్సిపల్‌కు సంబంధించిన ఏమైనా కార్యక్రమాలు ఉంటే, ముందస్తుగా మున్సిపల్ అధికారులకు లేదా స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వాలి అని మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డికి తెలిసి ఉండాలి. మీ ఇష్టానుసారం చేస్తానంటే, బిజెపి పార్టీ కార్యక్రమంకాదు అలా చేయాలనుకుంటే మీ బిజెపి పార్టీ ఆఫీసులో చేసుకోండి అని మాట్లాడారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ నక్క రాములు, ఎల్ఐసి కృష్ణ , శర్వాంద తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ పదవి సంపత్‌కుమార్‌కి ఇవ్వాలి

అయిజ మండల కాంగ్రెస్ నాయకుల డిమాండ్

అయిజ జూలై6 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఉన్న మాదిగల పట్ల ఒక్కసారి ఆలోచించి మాదిగల వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కి పిసిసి పదవి ఇవ్వాలని మండల కాంగ్రెస్ నాయకులు డిమాండు చేశారు. ఇందులో భాగంగా శని వారం పట్టణంలోని డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో సత్కరించి అక్కడే నల్లకాండువాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి, పదవి డా.ఎస్ఎ సంపత్‌కుమార్ కు ఇవ్వాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కొరకు ఎంతగానో శ్రమించి వ్యక్తి సంపత్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయనను గుర్తించి అలాగే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో దళిత మాదిగ సామాజిక వర్గానికి సముచిత స్థానం లేకపోవడం ద్వారా కాంగ్రెస్ పార్టీపై దళితులకు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దళిత సామాజిక వర్గంలో ఏ ఒక్కరి కూడా ఏ పదవులు దక్కలే కాబట్టి తెలం గాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆలోచించి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి పదవిని దళిత మాదిగ సామాజిక వర్గానికి వచ్చే విధంగా తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్‌రెడ్డి ఒక్కసారి ఆలోచించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నమాదిగలకు స్థానం కల్పించే విధంగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్రంలో ఉన్న మాదిగ దళిత సామాజిక వర్గం కాంగ్రెస్ పట్ల సముచిత న్యాయం మాదిగలకు జరుగుతుందా జరగదా అని తెలం గాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క మాదిగ పౌరులు ఎదురుచూస్తున్నారు.

మాదిగలకు పిసిసి పదవి ఇవ్వకపోతే మాదిగలను ద్రోహం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అవుతుందని తెలంగాణ రాష్ట్ర దళితుల సంఘాలు ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రివర్యులు ఒక్కసారి ఆలోచించి పిసిసి పదవిని సంపత్‌కుమార్‌కు ఇవ్వాలి పిసిసి పదవి ఇచ్చినట్లయితే తెలంగాణ రాష్ట్రంలో దళిత మాదిగ సామాజిక వర్గానికి న్యాయం సమకూర్చి నట్టే అవుతుంది. అదిష్టానం సరైనటువంటి నిర్ణయం తీసుకోవాలని కోరుతూ ఎక్లాసుపురం మాజీ సర్పంచు కోడెల తిమ్మప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దిలేటి,యూత్ కాంగ్రెస్‌జనరల్ సెక్రెటరీ శ్రీను, బతుక నం సింహులు,ఆటో శ్రీనివాసులు,మల్లేశ్ గౌడ్, ఎక్లాసుపురం దేవన్న, ఈడిగ నరి సింహులు, ఆంజనేయులు, వడ్డే రామన్న, లక్ష్మన్న, ఎం.నర్సింహులు, తిమ్మప్ప,హరిజన నర్సింహులు, చిన్ననర్సింలు, ఆశీర్వాదం, దేవదాసు, వడ్డే ఆంజనేయులు, హరిజన రాముడు, తిమ్మప్ప, ఆదాము, సీమోను, వివిధ గ్రామస్తులు, కార్యకర్తలు, నిరసనలో పాల్గొన్నారు.

శ్రీనివాస్‌గౌడ్‌కి ఘనంగా సన్మానం

కొత్తగా ఎన్నికైనా మార్కెట్ యార్డ్ చైర్మన్‌కి సన్మానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వనపర్తి టౌన్ జులై 06 ప్రభాతవార్త: వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వచ్చిన సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువత అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి కౌన్సిలర్ బ్రహ్మచారి, జిల్లా యువత ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ పాండు సాగర్, శ్రీరంగపురం కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు కాంగ్రెస్ చిన్నగౌడ్, యువత నాయకులు పాటకోట రాజు తదితరులు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ వనపర్తి పట్టణం గతంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌గా, తరువాత మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సేవలందించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ కి ఈ పదవి సరిఅయినదనీ, రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీలో, ప్రభు త్వంలో మరిన్ని పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేయాలని కోరారు. వనపర్తిలో ఎవరికీ ఏ పదవి వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవ చేయాలని సీనియర్లకు, మంచివారికి మరిన్ని పదవులు కావా లని అందరిని వారి వారి కొన్ని ఆధారంగానే పదవులు ఇవ్వాలని, వనపర్తి పట్టణాన్ని, జిల్లాను రాష్ట్రంలోనే మంచి పేరు తెచ్చే విధంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మిత్రులందరూ శ్రీనివాస్ గౌడ్ కి స్వీట్లు తినిపించి అందరికీ పంచారు.

మండల నూతన స్పెషల్ ఆఫీసర్ నియామకం

ఉట్కూర్,జులై 06 ప్రభాతవార్త: మండల కేంద్రంలో శనివారం స్థానిక ఎంఎ ీడిఓ కార్యాలయంలో మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్‌గా జి. జీవరత్నం సిపిఓ నారాయణపేట నియామకమయ్యారు. కార్యక్రమంలో మండల ఎంఎ ీడిఓ ధనుంజయ, సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపిఓ సూపరింటెండెంట్ సీనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొని శాలువా, పూలమాలలతో సన్మా నించారు. కార్యక్రమంలో ఇతర అధికారులు పాల్గొన్నారు.

మండల స్పెషలాఫీసర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఆత్మకూర్ జులై 06 ప్రభాతవార్త: ప్రస్తుత వర్షాకాల సీజన్లో సంక్రమించే సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తిప్పడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ వసంత అన్నారు. శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని బాలకిస్టాపూర్ గ్రామ సమీపంలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యా ర్థులకు ఎస్సీ తిప్పడంపల్లి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు వసంత మాట్లాడుతూ పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలని అంటూ వ్యాధులు ప్రబలు తున్న నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించనున్నట్లుగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వైద్య బృందం సురేందర్ గౌడ్, సురేష్ కుమార్, ఆశా వర్కర్లు నాగలక్ష్మి తదితరులు పాటుగా ప్రభుత్వ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులను పంపిణీ చేసిన అధికారులు, ప్రజా ప్రతినిధులు

బిజినపల్లి ,జులై 06 ప్రభాతవార్త: విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని మాజీ జడ్పీటిసి తూమ్ హరిచ రణ్‌రెడ్డి అన్నారు. మమ్మాయిపల్లి గ్రామంలో శనివారం ప్రాథమి కోన్నత పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ డ్రస్సులు అందించారు. హరిచరణ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతతో కూడిన విద్యతో పాటుగా మధ్యాహ్న భోజనం అందిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలని చెప్పారు. బడి బాగుంటేనే భవిష్యత్ తరలకు బాటలు పడ తాయని ఎంపిఓ కతలప్ప అన్నారు. హెచ్ఎం ఓకులా మాజీ సర్పంచ్ నాగమణెమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు. ఇటీవలే జడ్పీట పిసిగా పదవీకాలం ముగిసిన సందర్భంగా తూమ్ హరిచరణ్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

భారీగా బెల్లం పట్టివేత

రెండు వాహనాలు సీజ్, ఇద్దరు అరెస్టు

పట్టుబడ్డ బెల్లం నిందితుడితో ఎక్సైజ్ పోలీసులు

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 06 ప్రభాతవార్త: ప్రభుత్వం ఎక్సైజ్‌శాఖ ఆగస్టు 31 నాటికి నాటు సారాను పూర్తిగా నిషేధించాలనే లక్ష్యంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఎక్సైజ్‌శాఖ సంబం ధిత సిబ్బందిని దాడులకు పురమాయించారు. ఆబ్కారీశాఖ కమిషనర్ శ్రీధర్, అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలో పలుచోట్ల దాడులు నిర్వహించి నాటసారాకు వినియోగించే బెల్లం ఆలమును పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే జాతీయ రహదారి 44పై జడ్చర్ల ఫ్లై ఓవర్ వద్ద హైదరాబాద్ నుంచి ముడిగూడెం వెళ్తున్నటువంటి బెల్లం వాహనాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీ సులు పట్టుకున్నారు. ఈ దాడిలో 1500 కిలోల బెల్లం 50 కిలోల పట్టికను పట్టుకున్నారు. మరో కేసులో శ్రీశైలం హైవేలో కాట్రా ఎక్స్ రోడ్ వద్ద కల్వకుర్తి పోలీస్ లిమిట్స్‌లో బెల్లంను తరలిస్తున్న వాహ నాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. ఈ వాహనంలో 570 కిలోల బెల్లం 50 కేజీల ఆలమును పట్టుకున్నారు. ఈ రెండు కేసుల్లో తొమ్మిది లీటర్ల నాటుసారాను కూడా స్వాధీనం చేసుకున్నారు. రెండు కేసుల్లో 2070కేజీల బెల్లం,100 కేజీల ఆలమును పట్టుకు న్నారు. ఇద్దరు నిందితులతో పాటు రెండు వాహనాలను బెల్లాన్ని పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ విజయభాస్కర్ తెలిపారు. ఈ కేసుల్లో సిఐలు బాలకృష్ణారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, శారదల తో పాటు ఎస్సై సృజన్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులు : 7 కేసులు నమోదు

-నలుగురు అరెస్ట్, 26 లీటర్ల నాటుసారా స్వాధీనం

ఎక్సైజ్ దాడుల్లో స్వాధీనపర్చుకున్న మందు తయారీ సామాగ్రి

కల్వకుర్తి, జూలై 06 ప్రభాతవార్త: కల్వకుర్తి ఎక్సైజ్ కార్యాలయ పరిధి లోని కల్వకుర్తి, వంగూరు మండలాల్లో శనివారం దాడులు నిర్వహిం చినట్లు సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో కల్వకుర్తి ఎక్సైజ్ బృందం, ఎఫ్‌టీఎఫ్ హైదరాబాద్ బృందం, డీటీఎఫ్ నాగర్‌కర్నూల్ బృందం ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడు ల్లో నాటుసార తయారీ కేంద్రాలు గుర్తించి కల్వకుర్తి మండలంలోని జేపీ నగర్ తాండ, హనుమాన్‌నగర్ తండా,వంగూరు మండలంలోని కిష్టం పల్లి నిర్వహించిన దాడుల్లో 7కేసులు నమోదు చేసి, నలుగురు వ్యక్తు లను అరెస్ట్ చేసి 26 లీటర్ల నాటుసారా సీజ్ చేసినట్లు తెలిపారు. అదే విధంగా 40 కిలోల బెల్లం, 15 కిలోల పట్టిక స్వాధీనం, 1800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ దాడు ల్లో కల్వకుర్తి సీఐ వెంకట్‌రెడ్డి, డీటీఎఫ్ సీఐ రాజ్యలక్ష్మి, ఎస్‌టీఎఫ్ సీఐ జ్యోతి, అరుణ, సిబ్బంది మహేష్, నారయ్య, పరుశరాం, కృష్ణవేణి, తిరుపతిరెడ్డి, డీటీఎఫ్, ఎస్‌టీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్

రైతులకు అందుబాటులో యూరియా, డిఎపి

రైతులకు ఎరువులు సరఫరా చేస్తున్న మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి

లింగాల,జులై 06 ప్రభాతవార్త: రైతులకు యూరియా, డిఎపి అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ సింగిల్‌విండో కార్యాలయంలో రైతులకు 220 మెట్రిక్ టన్నుల యూరియా, 45 టన్నుల డిఎపి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరువులు కావలసిన రైతులకు సింగిల్ కార్యాలయానికి వచ్చి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో సీఈఓ పాండు, డైరెక్టర్ శంకర్‌నాయక్, మాజీ ఎంపిటిసి మోహన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

గార్లపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి

బస్ డిపో అధికారికి వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

మక్తల్ టౌన్,జులై 06 ప్రభాతవార్త: గార్లపల్లి మక్తల్ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్న రోడ్డు వసతి ఉన్నగాని గ్రామానికి ఆర్టీసి బస్సు లేక పై చదువుల కొరకు మక్తల్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థినీ, విద్యార్థులే అవస్థలు పడుతున్నారు. ఆర్టీసి బస్సు మక్తల్ నుండి గార్లపల్లికి ప్రతిరోజు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామం తరపు నుంచి అశోక్‌గౌడ్ బస్‌డిపో అధికారికి వినతి పత్రం సమర్పించారు.

ఏగూర్ ప్రైమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వాకథాన్

జడ్చర్ల,జులై 06 ప్రభాతవార్త: జడ్చర్ల ఏ గుడ్ ప్రైమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 7 గం.లకు వాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు డా॥ అంకిత్ తెలిపారు. జడ్చర్ల ఫ్లైవాక్ అసోసియేషన్ కార్యక్రమానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు కాల్వ రాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పట్టణవాసులు, యువకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏగూరి ప్రేమ్ ఆసుపత్రి నుంచి జడ్చర్ల కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వరకు వాకింగ్ చేస్తూ చేరుకోవాలని సూచించారు. ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు వాకథాన్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

తాగుడుకు బానిసై వ్యక్తి మృతి

కెటిదొడ్డి,జులై 06 ప్రభాతవార్త : మండల పరిధిలో తాగుడుకు బానిసై వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. శుక్రవారం ఉదయం యర్సన్‌దొడ్డి గ్రామానికి చెందిన యాదవ పెద్ద తిమ్మప్ప (57) వ్యక్తి తాగుడుకు బానిసై ఇంటినుండి వెళ్లిపోయిన వ్యక్తి శనివారం మధ్యాహ్నం మల్లాపురం తండా శివారులో భారత్‌మాల రోడ్డు పక్కన తిమ్మప్ప శవమై కనిపించాడు. మృతుడు కుమారుడైన యాదవకృష్ణతన తండ్రి తాగుడుకు బానిసై మృతి చెందినట్లు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

దరఖాస్తులను అప్డేట్ చేయించుకోండి

బాలానగర్, జులై 06 ప్రభాతవార్త: గత జనవరి నెలలో ప్రభుత్వం స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తులో ఉన్న తప్పులను సరిదిద్దుకునేందుకు అవకాశం కల్పించబడిందని, దీనిని సంబంధిత దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ రాజశేఖర్ పటేల్ పిలుపునిచ్చారు.శనివారం ఈమేరకు ఆయన ప్రజాపాలనకువచ్చిన దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు.ప్రజాపాలన దరఖాస్తు,ఆధార్‌కార్డు,రేషన్‌కార్డు, గ్యాస్ బండ, కరెంటుబిల్లు తప్పని సరిగా తీసుకురావాలని సూచించారు. ప్రజాపాలన అప్లికేషన్‌లో ఇచ్చిన ఆధార్ కార్డు, రేషన్‌కార్డు మ్యాచ్ అయ్యాక సంబంధిత ఫోన్‌కు ఓటిపి వస్తుందని, కాబట్టి ఫోన్ తప్పక తీసుకురావాలని సూచించారు. మరిన్ని సందేహాలకు ఎంపిడిఓ కార్యాలయసిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

కల్వకుర్తి, జులై06 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా కార్యాలయ ఆవరణలో 7 రంగుల జెండా ను చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సహకార సంఘా ల ద్వారా ఎరువులు, దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలు అందిస్తూ రైతుల పక్షాన సహకార సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్యాం, డైరెక్టర్‌లు కృష్ణగౌడ్, రామునాయక్, వెంకటయ్య, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

అమరచింత జులై 06 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రుణామాఫీ చేస్తామని హామి ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి, బి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండల పరిధిలోని రామిరెడ్డి పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ తో పాటు రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు రైతుల ఖాతాలో రైతు భరోసా జమ చేయడం లేదని ఆయన అన్నారు. వర్షాకాలంలో రైతులు పంటలు వేసుకునేందుకు అప్పులు చేస్తున్నారని స్పందించి రైతులకు రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని రైతులకు సబ్సిడీ ఎరువులు, విత్తనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతన్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7 నుండి వనపర్తి జిల్లా నాగవరం తండాలో తెలంగాణ రైతు సంఘం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఈ శిక్షణ తరగతులకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిసాగర్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్, హాజరవుతున్నారని జిల్లాలో రైతులు భారీగా పాల్గొనాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మోహన్, నాగరాజు, అనిల్, శంకర్, ఆశోక్ పాల్గొన్నారు.

అంతా ఏకమై..

రంగనాయక గుట్టకు పయనమై

- గుండం మూసివేతపై స్థానికుల ఆందోళన
- పాత బజార్ ఆంజనేయస్వామి ఆలయం నుండి గుట్టపైకి ర్యాలీ
- తహసీల్దార్ కార్యాలయంలో వినతి
- పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్

గతంలో రంగనాయకస్వామి గుట్టపై ఇలా ఉన్న నీటి గుండం

ర్యాలీగా రంగనాయక గుట్టపైకి బయలుదేరిన పట్టణ వాసులు

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 06 ప్రభాతవార్త : జడ్చర్లలోని రంగనాయకస్వామి గుట్టపై గుండం పూడ్చివేతపై స్థానికులు కన్నెర్ర చేశారు. శనివారం ఉదయం 1 గం.ల సమయంలో పాత బజార్ ఆంజనేయస్వామి ఆలయం వద్దఅంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని రంగనాయకస్వామి గుట్ట వరకు ర్యాలీగా వెళ్లారు. వెయ్యేళ్ల చరిత్ర ఉన్న ఆలయ ప్రాశస్త్యాన్ని కనుమరుగు చేసే కుట్ర చేశారని ఆరోపించారు. అమావాస్య రోజు గుండం మూసివేయడం ఏంటని, గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు తమకు అనుమానాలు ఉన్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన రవితేజగౌడ్ తాను ఆలయ ధర్మకర్త అని చెప్పుకొని ఏకపక్ష నిర్ణయంతో గుండాన్ని పూడ్చివేయడంపై తీవ్రంగా మండిపడ్డారు. ఎండోమెంట్ అధికారులకు, తహసిల్దార్ కార్యాలయంలో ఆలే కమిటీ సభ్యులకు కూడా కనీస సమాచారం అందించకుండా నిర్ణయం తీసుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. రంగనాయక గుట్టపై అతి పురాతనమైన మహా వృక్షాలను తొలగించడం పాత మెట్ల దారిని మూసివేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వందలాదిగా గుట్టపైకి చేరుకోవడంతో పట్టణంలో పెద్ద చర్చనీయాంశమైంది. అనంతరం జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని తహసిల్దార్ సత్యనారాయణరెడ్డి, సిఐ ఆదిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు తమకు అనుమానాలు ఉన్నాయని పోలీస్, రెవెన్యూ, ఎండోమెంట్ శాఖ వారు దీనిపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని ఎడలతాముమరోసారి ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం: సిఐ ఆదిరెడ్డి

గుండం పూడ్చివేతపై జడ్చర్ల సిఐ ఆదిరెడ్డి మాట్లాడుతూ తనకు విషయం తెలిసిన వెంటనే రవితేజగౌడ్‌ను విచారించినట్లు వెల్లడించారు. తిరిగి గుండంలో నుంచి మట్టిని తీసి యధావిధిగా గుండాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. కావున పట్టణ ప్రజలంతా సంయమనంతో ఉండాలని, బాధ్యులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ర్యాలీగా గుట్టపైకి వెళ్తారన్న సమాచారం తెలుసుకోవడంతో సిఐ ఆదిరెడ్డితో సహా ఎస్సైలు, పోలీస్ కానిస్టేబుళ్లు పట్టణ వాసులతో కలిసి గుట్టపైకి ర్యాలీగా చేరుకున్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న సిఐ

పూడ్చివేసిన గుండాన్ని పరిశీలిస్తున్న పట్టణ వాసులు, పోలీస్ అధికారులు

బొడ్డు శ్రీధర్‌రెడ్డి హత్య నిందితులను గుర్తించాలి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి వినతి పత్రం ఇచ్చిన కుటుంబ సభ్యులు

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని కలిసిన శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులు

కొల్లాపూర్,జులై06 ప్రభాతవార్త: కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి గ్రామంలో మే 23న బిఆర్ఎస్ నాయకుడు బొడ్డు శ్రీధర్‌రెడ్డిని హత్య చేసిన నిందితులు ఎవరు అనేది నేటి వరకు తేల్చకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని హత్యను చేదించడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను బొడ్డు శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులు శనివారం కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. శ్రీధర్‌రెడ్డి హత్య జరిగి 50 రోజులు గడిచిన నేటికి ఎలాంటి పురోగతి లేదని నిందితులను త్వరగా గుర్తించిచట్టపరమైన చర్యలుతీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని కోరారు. కార్యక్రమంలో చిన్నంబావి మండల మాజీఎంపిపి సోమేశ్వరమ్మ, మాజీ జడ్పీటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ,చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ గోవింద శ్రీధర్‌రెడ్డి, ముఖ్య నాయకులు కొల్లాపూర్ తాలూకా బిజెపి నియోజకవర్గ ఇంఛార్జి ఎల్లేని సుధాకర్‌రావు, వనపర్తి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్‌లోక్‌నాథ్‌రెడ్డి, బిఆర్ఎస్‌మాజీ సర్పంచ్‌లు మధు, రామస్వామి,శివ,సింగిల్‌విండో డైరెక్టర్ దేగశేఖర్ యాదవ్, ఇంద్రసేనారెడ్డి,నియోజకవర్గ బిజెపి నాయకులు మేకల శ్రీనివాస్ యాదవ్, సందు రమేష్,జలాలశివుడు, భీమేష్, అన్వేష్ తదితరులు కలవడం జరిగింది. హత్య చేసిన దోషులను గుర్తించి శిక్షించే వరకు మీరు అధైర్యపడవద్దని బిజెపి పార్టీ మీకు అండగా ఉంటుందని వారికి భరోసానివ్వడం జరిగింది. లీగ్ సెల్ అడ్వకేట్లను మీ గ్రామానికి పంపిస్తామని కేంద్ర సహాయ మంత్రి హామీ ఇవ్వడం జరిగింది.

తెలంగాణలో విఆర్ఓ వ్యవస్థను పునరుద్ధరించాలి

ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న విఆర్ఓ ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు

మక్తల్ టౌన్,జులై 06 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర విఆర్ఓ వ్యవస్థ రద్దు అనంతరం విఆర్ఓలను గత ప్రభుత్వం లాటరీ పద్ధతిలో వివిధ డిపార్టుమెంట్లకు ఎలాంటి సర్వీసు, సీనియారిటీ నియమ నిబంధనలు పాటించకుండా ఆ శాఖలకు పంపి విఆర్ఓలను ఎంతో మనోవేదనకు గురిచేసింది. ప్రస్తుతం గ్రామస్థాయిలో ఎలాంటి సంఘటనలు జరిగినా సమాచారం ఇచ్చే ప్రభుత్వ అధికారి లేకుండా చేశారు. అలాగే ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది.ఎలాంటి ప్రభుత్వ పథకమైనా నిజమైన లబ్దిదారులకు అందించడంలో విఆర్ఓలు చక్కని సేవలు అందించేవారు. జనన, మరణ, కుల, ఆదాయం ఎలాంటి ప్రకృతి వైపరిత్యాలు జరిగిన వెంటనే ప్రభుత్వానికి తెలిపి ప్రాథమిక నివేదిక సంబంధిత అధికారులకు తెలియపరిచి న్యాయాన్యాయాలను పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి విచారణాధికారులకు ఎంతో సహాయకులుగా ఉండేవారు. అలాంటి కీలకమైన (విఆర్ఓ) రెవెన్యూ డిపార్టుమెంట్‌ను రద్దు చేసింది. గత ప్రభుత్వం ప్రస్తుతమైన అన్ని విధాలుగా ఆలోచించి విఆర్ఓ వ్యవస్థను పునరుద్ధరించి గ్రామ స్వరాజ్య వ్యవస్థకు పూర్వ వైభవం తేవాలని కోరుతూ రాష్ట్ర పూర్వ విఆర్ఓల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో నారాయణ, చక్రపాణి, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, సుధాకర్‌రెడ్డి, నాగిరెడ్డి, సిద్ధప్ప, శంకరప్ప, విష్ణు, మహాదేవప్ప, సుధ, వెంకటేశ్వరమ్మ పూర్వ విఆర్ఓలు పాల్గొన్నారు.

సహకార సంఘాల ద్వారానే సమస్త అభివృద్ధి సాధ్యం

అయిజ జులై 6 ప్రభాతవార్త: అంతర్జాతీయ సహకార దినోత్సవం ను పురస్కరించుకుని శనివారం అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో అధ్యక్షులు పోతుల మధుసూదన్ రెడ్డి సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పోతుల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం ప్రపంచ వ్యాప్తంగా సహకార ఉద్యమం యొక్క విజయాలను గుర్తించడం, అలాగే సమాజంలో సహకారం యొక్క సూత్రాలను ప్రోత్సాహించడం, సహకారం అనేది ఒక ముఖ్యమైన సాధనమన్నారు. దీని ద్వారా ప్రజలు తమ సాధారణ సమస్యలను సైతం పరిష్కరించుకోవడానికి జీవితాలను మెరుగు పరుచుకోవడానికి ఒక శాంతియుత స్థిరమైన ప్రపంచాన్ని నిర్మించడానికి ఈ సహకార వ్యవస్థ పని చేస్తుందన్నారు. 1992 సంవత్సరంలో డిసెంబర్ 16వ తేదిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం ద్వారా ప్రతి ఏటా జులై మొదటి శనివారాన్ని అంతర్జాతీయ సహకార దినంగా జరుపుకోవాలని ప్రకటించింది. ఈ కార్యక్రమంలో సింగిల్ బుల్లోడు డైరెక్టర్ బింగిదొడ్డి దొడ్డన్న, కార్యదర్శి మల్లేశ్, సిబ్బంది జీవన్, భీమార్జున్ రెడ్డి, శ్రీనివాస్, భక్త ప్రహ్లద్, రాజు, రఘు, లావణ్య, కళావతి, కృష్ణవేణి, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

చట్టం ముందు అందరూ సమానులే

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మహబూబ్‌నగర్ ఇంఛార్జి ఇందిరా

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 06 ప్రభాతవార్త: జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మహబూబ్‌నగర్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా జడ్జి ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మహబూబ్‌నగర్ ఇంఛార్జి జిల్లా కార్యదర్శి ఇందిరా చట్టం ముందు అందరూ సమానమేనని, ఎవ్వరూ అతీతులు కారని తప్పుచేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని అన్నారు. స్థానిక ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని సఒ కేంద్రంలో శనివారం నిర్వహించిన న్యాయ అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. విపత్తు బాధితులకు న్యాయ సేవల కోసం లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అనేక స్కీంలను ప్రవేశపెట్టిందని ఆమె తెలిపారు. ప్రజల్లో న్యాయ అవగాహన కోసం పారా లీగల్ వాలంటరీలు, అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయ సేవలు, ఉమెన్స్ ట్రాఫికింగ్, లైంగిక వేధింపులు, పిల్లలు స్నేహపూర్వక న్యాయసేవలు, వారి రక్షణ మానసిక వికలాంగులకు చట్టపరమైన సేవలు ఉన్నాయని ఆమె అన్నారు. న్యాయపరమైన సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. జరీనాబేగం మహిళ చట్టం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జగపతిరావు, ప్రెసిడెంట్, సీనియర్ సిటిజన్ ఫోరం, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ పుట్టపాగ రఘుపతి యోగేశ్వర్ యాదవ్,గ్రేస్, ఇందిరమ్మ,జనరల్ సెక్రెటరీ అమాన్ ఎన్‌జిఓ, అరుణ, సౌజన్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్రిబోయి
- హన్వాడ మండలంలో పలు కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 06 ప్రభాతవార్త: పిహెచ్‌సికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ వి.విజయేందిర బోయి ఆదేశించారు. శనివారం హన్వాడ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించి తహసిల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, కెజిబివి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కలెక్టర్ తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో ధరణి దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంను తనిఖీ చేశారు. ప్రజాపాలన కేంద్రంలో గృహజ్యోతి జీరో విద్యుత్ బిల్లు, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడికి సంబంధించి దరఖాస్తులు సవరణలను చేసుకోవాలని అన్నారు. సవరణ ఆధార్, గ్యాస్‌బిల్లు, విద్యుత్ కనెక్షన్ రశీదు సంబంధిత డాక్యుమెంట్‌లు జతపర్చి సవరణ చేసుకోవాలని సూచించారు. పిహెచ్‌సిలో గర్భిణీల పట్ల శ్రద్ధ తీసుకోవాలని, గర్భిణీలు, ప్రసవాల గురించి తెలుసుకున్నారు. ప్రసవాలు జరిపించేందుకు గర్భిణీలను వైద్య సేవలు అందించేలాడాక్టర్‌లు, వైద్యసిబ్బంది సేవలందించాలని, నిర్లక్ష్యం వహించవద్దని తెలిపారు. కెజిబివిలో మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థినిలకు మెనూ ప్రకారం సరిపడా కడుపు నిండా భోజనం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ కిష్టానాయక్, ఎంపిడిఓ యశోద తదితరులు ఉన్నారు.

ఆకస్మికంగా అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

మిడ్జిల్,జులై 06 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రాలను శనివారం డిప్టిక్ట్ సోషల్ వెల్ఫేర్ అధికారి జరీనా బేగం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్రాలలో కుల్లిపోయిన, పురుగులు పడ్డ కోడిగుడ్లను సరఫరా చేశారని వచ్చిన కథనం మేరకు శనివారం అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ నిర్వహించి అంగన్‌వాడి సూపర్‌వైజర్ కల్పనలను అంగన్‌వాడి టీచర్ నర్మదను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతలేని గుడ్లను సరఫరా చేశారని వారు తెలపగా విధులు నిర్వహిస్తున్న మీరు సరైనవా కావా అని తెలుసుకుని తీసుకోవాలని హెచ్చరించారు. అంగన్‌వాడి సెంటర్లను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడి సూపర్‌వైజర్ కల్పన టీచర్ నర్మదకు మెమోలు జారీ చేశారు. ఇక్కడ జరిగిన విధానాన్ని పై అధికారులకు తెలుపుతామని, సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు బాధ్యతగా పని చేయాలని లేనిచో తగు చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.

అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు

భూత్పూర్,జులై 6,ప్రభాతవార్త: అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం భూత్పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయ ఆవరణలో సింగి ల్ విండో చైర్మన్ కదిరే అశోకెరెడ్డి సహకార జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో సీఈఓ రత్నయ్య, డైరెక్టర్ గడ్డంరాములుతో పాటు ఉద్యోగి రెడ్డికుంట వెంకటేష్ ఇతర డైరెక్టర్లు పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జయంతి వేడుకలు

మిడ్జిల్,జులై 06 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల పార్టీ కార్యాలయంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ దీన్ దయాళ్జీ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి మాట్లాడుతూ దీన్‌దయాళ్జీ శ్యాంప్రసాద్ జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వీరు దేశానికి సేవ చేసి ఆదర్శంగా నిలిచారని ఈ మహానుభావులను స్మరించుకోవడం ఎంత ధన్యమని తెలిపారు. అనంతరం అమ్మ పిలుపు మేరకు మొక్కలు నాటారు. కార్యక్రమంలో బిజెపిఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, బిఎపి మండల అధ్యక్షుడు కావలి నరెందర్, రామకృష్ణ, ఎస్టీ మోర్చా నరేష్, అంజి, దేవేందర్, అరవింద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

దీన్ దయాళ్జీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం